**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం / ప్రసారార్థం :**

**గుంటూరు,**
**తేది: ఆగష్టు 1, 2016.**

**పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం గుంటూరులో ఈరోజు శ్రీ దడాల సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ ఈ క్రింది ప్రకటన విడుదల చేస్తుంది.**

రాష్ట్రానికి ప్రత్యేకహోదా పట్ల చిత్త శుద్ధి ఉంటే తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు బంద్‌కు మద్ధతు ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధ్యంగాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా తేల్చి చెప్పింది. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు ఐక్యంగా ఉద్యమించి సాధించుకోవాలి. కానీ ముఖ్యమంత్రి వైఖరి ఇందుకు భిన్నంగా వుంది. ఒక ప్రక్క ప్రత్యేకహోదా ఇవ్వకపోవడం అన్యాయం అంటూనే బంద్ అవసరం లేదని, ఉద్యమాలు చేయవద్దని అఖిలపక్ష సమావేశాలు సైతం అనవసరమని చంద్రబాబు ప్రకటించడం అవకాశవాదం తప్ప మరొకటి కాదు.

2వ తేదీ జరగనున్న బంద్‌లో పెద్దఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రజలకు సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి